మీ వార్త మాకు పంపండి: 92949 92992

17.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 65

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 5

TELANGANA CAPITAL SPECIAL



ఫ్యాక్టరీ బోర్డును తొలగిస్తున్న మహిళలు (ఫైల్)

ఫ్యాక్టరీ నిర్మాణం ముందు ఆందోళన చేస్తున్న ప్రజలు



(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిద్దిపేట/బెజ్జంకి)

# చావనైనా చస్తాం.. ఇథనాల్ మాకొద్దు

- ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు
- ప్లాంటును నిర్మించవద్దంటున్న ప్రజలు
- దొంగచాటుగా అనుమతులు పొందిన యాజమాన్యం
- ప్రజల పర్మిషన్ లేకుండానే భూమిపూజ
- ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌కే వత్తాసు పలుకుతున్న పాలకులు
- ఉవ్వెత్తున కొనసాగుతున్న ఉద్యమం
- ఎన్నికల వేళ ఎజెండాగా మార్చుకున్న పార్టీలు
- ఇప్పుడు మొఖం చాటేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- మా సమస్యను ఎవరు పట్టించుకునేదని గగ్గోలు

2

పచ్చని పల్లెల్లో ఇథనాల్ ప్లాంటు చిచ్చురేపింది. నిన్నామొన్నటి వరకు రెండు పంటలు పండించుకుంటూ ఆనందంగా ఉన్న రైతుల జీవితాలను ఇథనాల్ ఛిన్నాభిన్నం చేస్తోంది. పెందలాడే నిద్రలేవగానే పొలంబాట పట్టి సాగు పనుల్లో బిజీగా ఉండాల్సిన రైతులు.. తమ పనులు మానుకొని రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చింది. జానపదాల పాటలతో పచ్చని పొలాల్లో సాగు పనులు చేసుకోవాల్సిన అన్నదాతలు.. 'మా గ్రామమే ముద్దు.. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దు' వద్దు అని నినదించాల్సిన దుస్థితి. మా గ్రామాల్లో ఫ్యాక్టరీ పెట్టొని వద్దు మొర్రో అని మొత్తుకుంటున్నా.. గ్రామ ప్రజలకు సమాచారం లేకున్నా.. ప్రాజెక్టు యాజమాన్యం మాత్రం తగ్గడం లేదు. ప్రాజెక్టు నిర్మాణంతో పచ్చని పొలాలు కాస్త బీడు భూములుగా మారుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య కేవలం ఒక్క గ్రామానిదే కాదు.. మూడు గ్రామాలకు సంబంధించినది కావడంతో రైతులు భారీ ఎత్తున ఆందోళనలు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే నిర్మాణ పనులను అడ్డుకున్నారు. విచారణకు వచ్చిన అధికారులనూ నిలదీశారు. రోజుల తరబడి రిలే దీక్షలు చేపట్టారు. పస్తులున్నారు.. నిద్రహారాలు మానుకున్నారు.. అయినా వీరి పట్ల అటు అధికార యంత్రాంగానికి కానీ.. ఇటు ఫ్యాక్టరీ యాజమాన్యానికి కానీ కనికరం కలగడం లేదు. ప్రశాంతమైన పల్లెల్లో అలజడి రేపి.. భయాందోళనలకు గురిచేస్తున్న ఇథనాల్ కంపెనీపై 'తెలంగాణ క్యాపిటల్' ప్రత్యేక కథనం.



- ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు
- ప్లాంటును నిర్మించవద్దంటున్న ప్రజలు
- దొంగచాటుగా అనుమతులు పొందిన యాజమాన్యం
- ప్రజల పర్మిషన్ లేకుండానే భూమిపూజ
- ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌కే వత్తాసు పలుకుతున్న పాలకులు
- ఉవ్వెత్తున కొనసాగుతున్న ఉద్యమం
- ఎన్నికల వేళ ఎజెండాగా మార్చుకున్న పార్టీలు
- మొఖం చాటేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- మా సమస్యను ఎవరు పట్టించుకునేదని ప్రజల గగ్గోలు





TELANGANA CAPITAL SPECIAL

# చావనైనా చస్తాం.. ఇథనాల్ మాకొద్దు

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిద్దిపేట/బెజ్జంకి)

పచ్చని పల్లెల్లో ఇథనాల్ ప్లాంటు చిచ్చురేపింది. నిన్నామొన్నటి వరకు రెండు పంటలు పండించుకుంటూ ఆనందంగా ఉన్న రైతుల జీవితాలను ఇథనాల్ ఛిన్నాభిన్నం చేస్తోంది. పెందలాడే నిద్రలేవగానే పొలంబాట పట్టి సాగు పనుల్లో బిజీగా ఉండాల్సిన రైతులు.. తమ పనులు మానుకొని రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చింది. జానపదాల పాటలతో పచ్చని పొలాల్లో సాగు పనులు చేసుకోవాల్సిన అన్నదాతలు.. 'మా గ్రామమే ముద్దు.. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దు' వద్దు అని నినదించాల్సిన దుస్థితి. మా గ్రామాల్లో ఫ్యాక్టరీ పెట్టొని వద్దు మొర్రో అని మొత్తుకుంటున్నా.. గ్రామ ప్రజలకు సమాచారం లేకున్నా.. ప్రాజెక్టు యాజమాన్యం మాత్రం తగ్గడం లేదు. ప్రాజెక్టు నిర్మాణంతో పచ్చని పొలాలు కాస్త బీడు భూములుగా మారుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య కేవలం ఒక్క గ్రామానిదే కాదు.. మూడు గ్రామాలకు సంబంధించినది కావడంతో రైతులు భారీ ఎత్తున ఆందోళనలు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే నిర్మాణ పనులను అడ్డుకున్నారు. విచారణకు వచ్చిన అధికారులనూ నిలదీశారు. రోజుల తరబడి రిలే దీక్షలు చేపట్టారు. పస్తులున్నారు.. నిద్రహారాలు మానుకున్నారు.. అయినా వీరి పట్ల అటు అధికార యంత్రాంగానికి కానీ.. ఇటు ఫ్యాక్టరీ యాజమాన్యానికి కానీ కనికరం కలగడం లేదు. ప్రశాంతమైన పల్లెల్లో అలజడి రేపి.. భయాందోళనలకు గురిచేస్తున్న ఇథనాల్ కంపెనీపై 'తెలంగాణ క్యాపిటల్' ప్రత్యేక కథనం..

## ఆందోళనలు చేస్తున్నా..

బెజ్జంకి మండలంలోని నరసింహులపల్లి, తిమ్మాయపల్లి, గుగ్గిళ్ల గ్రామాలకు చెందిన రైతులంతా ఇన్నాళ్లు వ్యవసాయమే తమ లోకంగా.. వ్యవసాయ పనులు చేసుకుంటూ పచ్చని ప్రకృతి మధ్య జీవిస్తున్నారు. పచ్చని పట్టుచీర కట్టుకున్నట్టుగా కనిపించే పంట పొలాలతో అలరారే గ్రామాల్లో ఇప్పుడు ఇథనాల్ కొత్తగా చిచ్చు రేపుతోంది. ఎనిమిది నెలల క్రితం పోతారం పరిసర ప్రాంతంలో.. నర్సింహుల్లపల్లి గ్రామాన్ని ఆనుకొని ఇథనాల్ వ్యర్థ పదార్థాల నిల్వల కోసం, గోదాం కోసమని ఇథనాల్ కంపెనీ వారు దరఖాస్తు చేసుకున్నారు. దాంతో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయతీ అనుమతులను ఇవ్వడం జరిగింది. నర్సింహులపల్లి గ్రామానికి కూతవేటు దూరంలోనే ఫ్యాక్టరీ ఉండడంతో ఆ ఫ్యాక్టరీ వచ్చే వచ్చే వ్యర్థ పదార్థాలతో తమకు ఇబ్బంది అవుతుం దని.. పర్యావరణం కాలుష్యం అవుతుందని.. భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. పంటలు పండవు అని అక్కడి ప్రజలు ముందుగా ఆందోళన దిగారు. కానీ.. వారి ఆందోళనలను ఫ్యాక్టరీ యాజమాన్యం ఖాతరు చేయలేదు.

## దొడ్డిదారిని అనుమతులు..

మరోవైపు.. పోతారం గ్రామపంచాయతీ అప్పటి పాలకవర్గం సైతం రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. కేవలం యాజమాన్యానికి తొత్తులుగా మారి తీర్మానం లేకుండానే పర్మిషన్ ఇచ్చినట్లుగా నర్సింహులపల్లి రైతులు ఆరోపిస్తున్నారు. తమ నోట్లో మట్టి కొట్టేందుకు ఫ్యాక్టరీని ఇక్కడికి తీసుకొచ్చారని రైతులు శాపనార్థాలు పెడుతున్నారు. యాజమాన్యం నుంచి డబ్బులు తీసుకొని ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసే ప్రాంతంలోని పక్కనే ఉన్న రైతుకు ఇక్కడ విత్తనాలను తయారు చేసే ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నామని నమ్మబలికి.. ఆయనతో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని రాయించుకు న్నారు అని ఆ రైతు ఆవేదన చెందుతున్నారు. ముందుగా ఫ్యాక్టరీ వ్యర్థ పదార్థాలను ఇక్కడ నిల్వ చేస్తామని చెప్పి, ఇప్పుడేమో ఫ్యాక్టరీని నిర్మించడానికి ప్రయత్నాలను ప్రారంభించారు. ఇదిలా ఉండగా బెజ్జంకి మండలంలోని శంకర్ నగర్ గ్రామానికి దగ్గరలో తిమ్మాయపల్లి గ్రామపంచాయతీ నుండి అనుమతులు కూడా దొడ్డిదారిన తీసుకున్నారు. మరిన్ని అనుమతుల కోసం ఉన్నతాధికారుల వద్దకు ఇథనాల్ కంపెనీ యాజమాన్యం వెళితే, ఇది తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోనిది కాదని, గుగ్గిళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుందని తెలిపారు. దీంతో ఇథనాల్ కంపెనీ యాజమాన్యం గుగ్గిళ్ళ పాలకవర్గంతో చాటుమాటుగా మాట్లాడి, గ్రామ సభ నిర్వహించకుండానే ఈ అనుమతులను పొందారు.

## పార్టీల దాగుడుమూతలు

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు తీసుకు న్నారన్న విషయం తెలుసుకున్న గుగ్గిళ్ళ గ్రామస్తులు రిలే దీక్షలు, రాస్తారోకోలు చేశారు. ఇంతలో



అసెంబ్లీ ఎన్నికలు రావడంతో అన్ని పార్టీలను గుగ్గిళ్ళ, నర్సిహుల్లపల్లి, తిమ్మాయిపల్లి గ్రామస్తులు నిలదీశారు. ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు సైతం సై అంటే సై అన్నారు. కానీ.. ఎన్నికలు పూర్తయ్యాక మాత్రం ఇప్పుడు ఆ అంశాన్ని ఏ పార్టీ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. గుట్టు చప్పు డు కాకుండా పోలీసుల అండతో మళ్లీ మెల్లమెల్లగా పనులను సైతం మొదలు పెడుతున్నారు. అంతకు ముందు ప్రజల వెన్నంటి ముందుండి ఇథనాల్ కంపెనీ వద్దు అన్న నాయకులు సైతం, నేడు ఆ మాట ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## ఇప్పటికే భూమి పూజ పూర్తి..

ఇదిలా ఉండగా నరసింహులపల్లి శివారు ప్రాంతంలో ఫ్యాక్టరీ నిర్మాణానికి ఏప్రిల్ 12వ తేదీన భారీ పోలీస్ బందోబస్తు మధ్య భూమి పూజ చేశారు. నర్సింహులపల్లి గ్రామస్తులు ఎవరినీ భూ మి పూజ జరిగే ప్రాంతానికి వెళ్లకుండా పోలీసులు వలయం ఏర్పాటు చేసి కాపలాగా ఉన్నారు. భూమి పూజ జరిగిన అనంతరం నరసింహులపల్లికి చెందిన కొందరు గ్రామస్తులతో మాట్లాడి ఈ ఫ్యాక్టరీ వల్ల ఎలాంటి నష్టం ఉండదని, ఇటువంటి ఫ్యాక్టరీల వద్దకు గ్రామస్తులను తీసుకెళ్లి ఆ రోజు వెళ్లిపోయారు. గత నెలలో 12 మంది గ్రామస్తులను చిత్తలూరు ఫ్యాక్టరీ వద్దకు బెజ్జంకి తహశీల్దార్, పోలీసులు తీసుకెళ్లి చూపించారు. అక్కడికి వెళ్లిన 12 మంది రైతులకు ఏమైందో ఏమో గాని అంతకుముందు ఎగిరెగిరి పడిన వారంతా ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్లుగా మౌనం వహించారని గ్రామస్తులు పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. వెళ్లిన వారు కూడా మనం అనుకున్నంతగా ఏమి లేదు అని బాహాటంగా చెపుతున్నారు.

## తోటపల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లు..

ఇదిలా ఉండగా నరసింహులపల్లి ఫ్యాక్టరీకి ప్రతిరోజూ 5 లక్షల లీటర్ల నీరు, గుగ్గిళ్ళ ఫ్యాక్టరీకి పది లక్షల లీటర్ల నీరు అవసరమని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెప్పింది. ఆ నీటిని సైతం మండలంలోని తోటపల్లి రిజర్వాయర్ నుండి పైపు లైన్ ద్వారా తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఫ్యాక్టరీ వారే చెబుతున్నారు. ఈ విషయం తెలుసు కున్న తోటపల్లి చెరువు సాగునీటితో వ్యవసాయం చేసుకొనే, పలువురు రైతులు తమ చెరువు నుండి నీటిని ఎట్టి పరిస్థితులను తీసుకెళ్లనీయమని వారంతా ఏకమవుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వంలో ఉన్న పాలకులు గానీ, ప్రతిపక్షంలో ఉన్న పాలకులు గానీ పట్టనించుకోవడం లేదు. ఎన్నికల ఎజెండాగా ఉపయోగించుకొని, ఇథనాల్ ఫ్యాక్టరీ పేరును వాడుకున్నారు తప్ప, ఆ ఫ్యాక్టరీ వద్దు అని ప్రస్తుతం అన్నవారు ఎవరూ లేరని ప్రజలు వాపోతున్నారు. ఇందులో మర్మం ఏమిటో తమకు అర్థం కావడం లేదని విమర్శిస్తున్నారు.

## ఎన్నికల వరకేనా ప్రజా సమస్యలు..

మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఆయా గ్రామాల్లోకి ప్రచారానికి వచ్చినప్పుడు ఇక్కడ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మించడాన్ని అడ్డుకుంటామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా దానినే ఎజెండాగా తీసుకొని ఆ నియోజకవర్గం మొత్తం ప్రచారం నిర్వహించారు. ఎట్టకేలకు ఎన్నికలు ముగియడం.. ఫలితాలు వెలువడడంతో ఇప్పుడు అటు వైపు వచ్చే వారు కరువయ్యారు. ప్రజలకు న్యాయం చేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన వారంతా ఇప్పుడు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఫైర్ అవుతున్నారు. కేవలం ఎన్నికలలో ఓట్ల కోసమే తమకు లేని పోని హామీలు ఇచ్చారని వాపోతున్నారు. ఓట్ల కోసం వాడుకొని.. ఇప్పుడు మొఖం చాటేశారని దుయ్యబడుతున్నారు. ఇప్పటికైనా పార్టీలకతీతంగా నాయకులు ముందుకు వచ్చి తమకు నష్టం కలిగించే ఫ్యాక్టరీ అనుమతులను అడ్డుకొని.. నిర్మాణాన్ని సైతం అడ్డుకోవాలని కోరుతున్నారు. మరి ఇప్పటికైనా పార్టీల నేతలు వీరి సమస్యను పట్టించుకుంటారా..? మనకెందుకులే అని అలాగే వదిలేస్తారా..? అనేది తెలియకుండా ఉంది.

## ఇష్టారాజ్యంగా మట్టి తరలింపు

మరోవైపు.. ఫ్యాక్టరీ పనులను తొరగా కంప్లీట్ చేసేందుకు యాజమాన్యం సైతం తహతహలాడుతోంది. అందుకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. బెజ్జంకి మండలం నుంచి దొంగచాటున వందల కొద్దీ లారీలు, ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తోంది. ఆయా గ్రామాల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి పెద్ద ఎత్తున మట్టి అవసరం పడడంతో పర్యావరణ నిబంధనలు పాటించకుండానే మట్టిని తోడుతున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు 'మామూలు'గా తీసుకుంటున్నారని తెలుస్తోంది. నిత్యం రాత్రిపగలు వందలాది ట్రిపుల్లో మట్టిని తరలిస్తున్నట్లుగా తెలుస్తోంది. అటు ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తూ రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్న యాజమాన్యం.. ఇటు మట్టిని తోడుతూ పర్యావరణానికి సైతం ముప్పు తెస్తోందని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కానీ.. ఉన్నతాధికారులు కానీ చొరవ చూపాలని కోరుతున్నారు.

# బండిని కలిసిన దూబాల శ్రీనివాస్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిగా నియమితులైన సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిలో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన బండి సంజయ్ కుమార్ కు దక్కిన అరుదైన గౌరవం కేంద్ర మంత్రి పదవి అన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుంది అనడానికి బండి సంజయ్ కుమార్ నిదర్శనంగా నిలుస్తారన్నారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో అనేక లోటుపాట్లు ఉన్నాయని ఆయన ఆరోపించారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కార్ నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. 200 యూనిట్ల లోపు వారికి జీరో బిల్లులు ఇవ్వాల్సింది పోయి, చెల్లింపు విద్యుత్ బిల్లులు జారీ చేయడం దారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ గృహ జ్యోతి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## తీగల వంతెనలో నాణ్యత లోపాలు

**జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ నగర పరిధిలో ఎమ్మెల్యే, మేయర్, ఎంపీలు నగరపాలక సంస్థ అట్టహాసంగా ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి/తీగెల వంతెన కొద్ది నెలలకే పలుమార్లు రిపేర్ రావడం, దానికి వాళ్ళు పెట్టిన ఖర్చు దాదాపు 200 కోట్ల రూపాయల ప్రజాధనం అని తెలియడం చాలా బాధ కలిగించే అంశమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. అదేదో ప్రపంచ వింత లాగా, లక్షల మందికి లబ్ధి చేకూర్చేదిగా ఆ బ్రిడ్జి ప్రారంభం అప్పుడు కోట్ల రూపాయల ఖర్చుతో డాన్స్ షోలు పెట్టి ఎమ్మెల్యే, మేయర్ ప్రజలని మభ్యపెట్టారు కానీ తరువాత బ్రిడ్జి నాణ్యత లోపం పదేపదే బయటపడుతోందని తెలిపారు. నగర నడిబొడ్డున సవరన్ స్ట్రీట్‌లో దశాబ్దాలుగా కొలువుతీరిన నెహ్రూ చౌక్‌లో పూజ్య పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాన్ని తొలగించిన నగరపాలక సంస్థ నాలుగేళ్లుగా ఆయన విగ్రహాన్ని తిరిగి స్థాపించడం లేదని పేర్కొన్నారు. మేయర్ రాజకీయాల్లో ఎదిగిందే నెహ్రూ స్ఫూర్తితో అని, కాంగ్రెస్ పార్టీలో, కానీ మేయర్ ఎమ్మెల్యేలు బీజేపీ ఎంపీకి భయపడో లేక ఆ విగ్రహానికి అయ్యే బడ్జెట్ చాలా తక్కువ అనో ఆ మహానేత దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాన్ని పునః ప్రతిష్టించడం లేదని ఆరోపించారు. ఎన్నోసార్లు నగరపాలక సంస్థ కమిషనర్ ని ఈ విషయంలో కలిసినట్లు తెలిపారు.



# ఎల్లంపల్లిలో పోచమ్మ, ఎల్లమ్మ బోనాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్ర పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి గ్రామదేవతలకు గ్రామస్తులందరూ కలిసి ఘనంగా బోనాలను సమర్పించుకున్నారు. అందంగా అలంకరించిన బోనాలను డప్పు చప్పుళ్లతో ప్రతి ఇంటి నుండి ఊరేగింపుగా తీసుకొచ్చారు. బైండ్ల వారి డప్పు చప్పులతో, శివసత్తుల నృత్యాలతో పాటు గ్రామంలోని యువకులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బెజ్జంకి ఎంపీటీసీ గుబీర శారద మల్లేశం సైతం బోనం ఎత్తి అందరితో కలిసి గ్రామదేవతలను సందర్శించుకున్నారు. ఏటా తాము గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనాన్ని గ్రామ దేవతలకు సమర్పించుకుంటామని వర్షాలు సకాలంలో కురవాలని పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటామని అన్నారు.



## ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** బక్రీద్ పండుగ పురస్కరించుకొని తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మదిన మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు హిందూ,ముస్లిం భాయి భాయిలాగా ఉండి శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని ప్రార్థన చేయడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్, మౌలానా అక్రమ్ రాజా, ఇమామ్, జానీ, గౌస్ ఉద్దీన్, సలీం, కాసిం, హైదర్ బాబా, మహమూద్ ఇమామ్ ఖలీద్, మహమ్మద్ అల్లా బక్ష బాబా, అమీర్,ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి వ్యక్తికి తీవ్రగాయాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, శంకరపట్నం:** మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల సమ్మయ్య పై ట్రాక్టర్ వెనక టైరు పోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎడ్ల సమ్మయ్య ఇంటి ప్రక్కన ట్రాక్టర్ ఆఫ్ చేసి ట్రాక్టర్ కి తాళం వదిలేసి ఇంట్లోకి వెళ్ళాడు. కొంత సమయానికి తాళం తీసుకొద్దామని వెళ్ళగా,ఆఫ్ చేయబోయి ఆన్ చేసాడు. ఈ సంఘటనలో ట్రాక్టర్ గేర్ లో ఉండడంతో ఒక్కసారిగా వెనుక టైరు సమ్మయ్య పై నుండి వెళ్ళింది. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది, ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్ కి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.





## విద్యార్థికి కవ్వంపల్లి సాయం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, మానకొండూర్:** శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి గొర్రె అంజన్‌కు ఎన్ఐటీ కాలికట్ కాలేజీ కేరళలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. పరీక్షలకు ఫీజు కట్టే ఆర్థిక స్తోమత లేకపోవడంతో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను సంప్రదించగా.. వెంటనే 50 వేల రూపాయల సహాయం అందించారు. చదువు పూర్తయ్యే వరకు అన్నివిధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు.

## వేముగంటి రామారావుకు నివాళి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ పట్టణం:** కరీంనగర్ పట్టణ వాసి ప్రస్తుత ఉత్తరాంచల్ ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సలహాదారుడు వేముగంటి రామారావు మరణించగా ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు నివాళి అర్పించారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, కరీంనగర్ జెడ్పి వైస్ చైర్మన్ పేరాల గోపాల్ రావు, మాజీ పీఏసిఎస్ చైర్మన్ శ్రీ రాంరెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ వేముగంటి రామారావు జాయింట్ డైరెక్టర్ నవోదయ స్కూల్స్, ఉత్తరాంచల్ ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సలహాదారులుగా పనిచేసినారు. కరీంనగర్‌లో పీజీ సెంటర్ పెట్టడంలో కీలక పాత్ర పోషించారు నవోదయ స్కూల్స్ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.







# భక్తి శ్రద్ధలతో బక్రీద్

**తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి, కరీంనగర్:** లబ్బయిక్ అల్లాహుమ్మ లబ్బయిక్ లాశరీక లక లబ్బయిక్ ఇన్నల్ హంద, వల్ నీమత లకవల్ ముల్క్.. లాశరీక లక్, అల్లాహు అక్బర్.. లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హంద్ నినాదాలతో వీధులు, మజీదులు, ఈద్గాలు మారుమోగాయి. ఈదు ఉల్ అజ్హా వేడుక సందర్భంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ముస్లీం సోదరులతో ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి. సామూహి క ప్రార్ధనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు. కరీంనగర్ లోని రేకుర్తి సాలెహ్ నగర్, చింతకుంట వద్ద ముస్లీం సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రార్ధనలో పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసులు కట్టు దిట్ట మైన బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలన్నీ వర్క్ షాపు మైదానంలో పార్కింగ్ ఏర్పాటుచేశారు. ఎస్సారార్ కళాశాల నుంచి ఈద్గా వరకు వాహనాలను అనుమతించకుండా పర్యవేక్షించారు. బైపాస్ రోడ్డులో అహ్మద్ ఈద్గా, నగరంలోని వన్ టౌన్ పురాతన ఈద్గాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పాలక సంస్థ విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సాలెహ్ నగర్ ఈద్గా వద్ద సదర్ ఖాజీ మనబత్ షా ఖాన్ నమాజ్ చేయించగా, మత పెద్ద ఈద్గా ఖతీబ్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ సందేశాన్ని అందించారు. సోమవారం ఈదుల్ ఫితర్ పర్వ దినాన్ని ముస్లీం సోదరులు ఘనంగా జిల్లావ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో పండుగ ఈద్ నమాజు ఆచరించారు. కొందరు ముస్లీంసోదరులు తమ సమీప ముస్లిమేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా, పాయసం వడ్డించివారితో ఆనందం పంచుకున్నారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం అలైహి వ సలాం హజరత్ ఇస్మాయిల్ అలైహి సలాంలా త్యాగనిరతికి గొప్ప చిహ్నమే ఈ బక్రీద్ పండుగని చెప్పారు. అల్లాహ్ ప్రియ ప్రవక్తలైన వీరు త్యాగం చేసి, ఐదువేల సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ వారి త్యాగస్మృతికి గుర్తుగా బక్రీద్ పండుగను నిర్వహించుకోవడం నేటికీ ఆనవాయితీగా ఉందని దేశంలో రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను చట్టానికి లోబడి ఉండి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని కరుడుగట్టిన అతివాద సంస్థలు బక్రీద్ మాసం రాగానే ఆకాశము ఊడి పడ్డట్టు అనవసరమైన రాద్ధాంతాన్ని చేస్తున్నాయని విమర్శించారు. భారతదేశం ఏ ఒక్కరి సొత్తు కాదని, ఇది ప్రజాస్వామ్యయుత దేశమని, ఇక్కడ అన్ని కులాలు, మతాలు విభిన్న సంస్కృతుల మేలవింపు ఉందని భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్మని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశ సంస్కృతి ఉందని గుర్తు చేశారు. హలో ఇబ్రహీం అలైహి సలాం, ఇస్మాయిల్ సలాంలా త్యాగాలను స్మరించుకోవాలని మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లం ఆశయాలకు అనుగుణంగా ప్రతి ముస్లిం జీవించాలని కోరారు. ఈద్గాలో కొందరు ముస్లిం యువకులు పాలస్తీనాకు మద్దతుగా జెండాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.



# ఎస్‌జిటిలకు న్యాయం చేయాలి

**పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు పదోన్నతుల్లో భర్తీ చేయాలి**

**ఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పదోన్నతుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (%ూ+ు%) ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోందని, గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఈ పదోన్నతులో భర్తీ చేయడం లేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రాథమిక స్థాయి పునాది వంటిదని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,అలాగే పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులను ఈ పదోన్నతుల షెడ్యూల్లో కామన్ సీనియారిటీనీ పరిగణలోకి తీసుకొని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్జిటి ఉపాధ్యాయుల బదిలీలలో దశలవారీగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని తద్వారా ఆప్షన్లు పెట్టుకోవడంలో ఎస్జిటి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రమేష్, జిల్లా కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా కార్యదర్శులు కోత్వాల్ ప్రవీణ్, జంగిటి రాజు పాల్గొన్నారు.

# నివేశన స్థలాలివ్వాలని వినతి


**ఎమ్మెల్యేకు విన్నవించిన ఉద్యమకారులు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తిమ్మాపూర్:** నివేశన స్థలాలివ్వాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా. కవ్వంపల్లిని కలిసిన కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల భూమితో పాటు ఇతర హామీలను సైతం తీర్చాలని వినతిలో కోరారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమార్ స్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమకారులకు పూర్తి విశ్వాసం ఉన్నదనీ, వీలైనంత తొందరగా ఉద్యమకారులకు భూ పంపిణీ ప్రారంభించాలని కోరినట్లు చెప్పారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో ఆర్డినేటర్ అయిల ప్రసన్న ఉద్యమకారులు భోగి పద్మ, మునక్క, కాల్వ మల్లేశం, హర్షవర్ధన్ రెడ్డి, చంద్రమౌళి, బూడిద వినోద్, కుమార్ కూనమల్ల మల్లేశం, సదానందం, మొగిలి, శంకరయ్య, సంజీవ్, శంకర్, అంకూష్, మాధవి, లత, భాగ్యలక్ష్మి, రాజయ్య, తదితరులు ఉన్నారు.



# దివి.. లక్కీ ఛాన్స్

భారతీయ చలనచిత్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అత్యంత ఆసక్తిగల పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌లలో పుష్ప ఒకటి. అల్లు అర్జున్ నటించిన ఈ చిత్రం మొదటి భాగం భారీ విజయాన్ని సాధించిం ది. భారతీయ సినిమాలో అత్యధిక వసూళ్లు చేసిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. 'పుష్ప 2'లోని ఉత్తేజకరమైన పరిణామాలలో ఒకటి. పుష్ప -2లో దివి లక్కీ ఛాన్స్ కొట్టేసింది. దివి బిగ్ బాస్ రియాలిటీ షో తెలుగు వెర్షన్‌లో కనిపించడం ద్వారా గణనీయమైన కీర్తిని పొందింది. ప్రదర్శనలో ఆమె ఉనికి మరియు ఆకర్షణ ఆమెకు గణనీయమైన అభిమానులను సంపాదించిపెట్టింది. ఆమె జనాదర ణ పొందినప్పటికీ, పరిశ్రమలో ప్రముఖ నటిగా నిలదొక్కుకోవడానికి దివి చేసిన ప్రయత్నాలు ఇంకా చెప్పుకోదగ్గ విజయాన్ని అందించలేదు. అయితే, పుష్ప 2తో ఆమె అదృష్టం మారుతున్నట్లు కనిపిస్తోం ది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో దివి ఒక ముఖ్యమైన పాత్రను పోషించింది. పుష్ప మొదటి భాగంలో, టీవీ యాంకర్ అనసూయ భరద్వాజ్ తన నెగటివ్ షేడ్ పాత్రకు భారీ బ్రేక్ అందుకుంది. సీక్వెల్‌లో మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉంది. అదేవిధంగా దివి అమాయకమైన ఇంకా గ్లామరస్ పాత్రలో కనిపించనుంది.



TELANGANA CAPITAL
cinema
NOW SHOWING